
మొత్తం మీద "భౌతిక కాయంగా" కాకుండా భౌతికంగానే చేరాను విశాఖపట్నానికి—

అసలేం జరిగిందంటే—ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్ళి; పార్లమెంట్ స్ట్రీట్‌లో రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో నా కన్నా హడావుడిగా వొచ్చిన డబుల్ డెక్కర్ బస్సు నామీదికి దూకబోయేటంతలో డ్రైవరు సడెన్ బ్రేకు వెయ్యడంతో—

నలభై ఆరుమందికి ముక్కులో గెడ్డాలో పగిలాయి; వాళ్ళు కూర్చున్న సీట్లకి ఎదరవున్న సీట్లు రిమ్మలు తగిలి.

ఇరవై ముగ్గురు ఆడవాళ్ళని వాళ్ళకిటూ అటూ చుట్టూ వున్న మొగాళ్ళు నిర్భయంగా స్పృశించేరు.




పై అంతస్తులోని కండక్టరు పర్సుతో సహా అక్కడికక్కడ జారి కూలబడగా చిల్లర డబ్బులు చెల్లాచెదురైనాయి.

నేను డ్రైవర్ మీదా. ఢిల్లీ నగరం మీదా నోరు జారుదామనుకొంటున్నా సరే నాకు కాలే జారింది.

హైదరాబాదుకీ. అక్కణ్నించి విశాఖపట్నానికీ ఫ్లయిట్ టికెట్లు అంతకుముందే "ఓ.కే" అయింది గనక; "ద్వితీయ చికిత్స" ఇక్కడే చేయించుకోమని నన్ను గమనించిన వాళ్ళు నిశ్చయించి ప్రథమం మాత్రం అక్కడ నిర్వర్తించేరు.

హైదరాబాద్‌లో ఫ్లయిట్ దింపడం. ఈ ఫ్లయిట్ నుంచి ఆ ఫ్లయిట్‌కి మార్చడం: ఎవరెవరో గమనించడం. "వాటే పిటీ" అంటూ జారుకోవడం లీలామాత్రంగా స్ఫురణలో వున్నాయి. ఎడం జెబ్బమీద విపరీతమైన నొప్పితో. మార్ఫియా డోస్ పనిచెయ్యని తనంలోవి అవన్నీను.

సబ్ కాన్షస్‌లోంచి కాన్షస్‌లోకి వొచ్చేటప్పటికి గుడ్లలో నీరూ నోట్లో చీరచెంగూ కుక్కుకుని ఎదురుగా మా ఆవిడ.

చుట్టూరా నా ఉద్యోగులు అయిదారుగురు-

వాళ్ళందరిన్నీ సైలెన్స్ అని గద్దిస్తూ తనే పెద్దచప్పుడు చేస్తున్న నర్సు.

"యేవండీ! .... స్పృహ వొచ్చింది టండీ!.... నేనండీ 'అమ్మ'ని-తెలుస్తోందా?" అంటూ దీనంగా మా ఆవిడ. సైలెంట్‌గానే పలకరించింది.

* * *

ఆ తరువాత మారిన తేదీలు నాలుగంటే నాలుగు—

కుట్లూ. కట్లూ. బాండేజీలూ ప్లాస్టర్లూ ప్రాజెక్ట్ లెవెల్లో సమకూరాయి. ఆర్థోపీడిక్ ఛీఫ్‌గారు ఆరువారాలన్నాడు. మా మేనేజింగ్ డైరెక్టర్‌గారు మాత్రం మూడు వారాల్లో తెమిలిపోవాలని డేట్‌లైన్ పెట్టి కూడా; "నార్మల్ వర్క్‌కి ఎఫెక్ట్ అవదు. ఎడంచెయ్యేగా" అని నాకు ధైర్యం చెప్పి ఒప్పించడానికి ప్రయత్నించేరు. ఛార్జీలు కట్టేసి డిశ్చార్జి కావపోడానికి నేనూ సిద్ధపడ్డాను.

ఆపూట చాలా సేపట్నుంచి ఆసుపత్రిలో ఎంత స్పెషల్ రూమ్‌లో వున్నా. అంత భరించలేని కంపూ చప్పుళ్ళూ; తట్టుకోలేక "పోదాం పద ఇంటికి" అని మా ఆవిణ్ణి తొందర పెడుతూనే వున్నాను.

"కారు కోసం ఫోన్ చెయ్యడానికి రఘు వెళ్ళేరండీ."

రఘు మా బంధువు. నాసాయంతో అతనికి ఇంకో కంపెనీలో ఉద్యోగం వొచ్చింది అప్పుడెప్పుడో. పాపం ఈ ఐదు రోజులూ తను కూడా సిక్ లీవే పెట్టి హాస్పిటల్ కొచ్చి డ్యూటీ చేస్తున్నాడు....

"ఎంతసేపైంది?"

"ఘంటాయి వెళ్ళేరు."

"అయితే ఇహ అదంతే. కంపెనీ కాడకి ఏదో రిపేర్ వొచ్చేసుంటుంది. లేక యెవ దన్నా వి. ఐ పి. తగిలేడో" అని లేచి మంచం దిగబోయాను.

"బాబ్బాబు ఒక్క పావుగంటాగండి! అప్పుడే మీ పరుగులు మొదలా?.... ఉండండి. నేనెళ్ళి చూసొస్తాను" అని మా ఆవిడ మొరెట్టుకున్నా నాకు వోర్పు మిగలడంలేదు.

దానికి సాయం 'రఘు' వొస్తూనే—

"అయ్" "దితం" "ఫోన్ చేసేనండి"- "కారాండీ?....ఓ గంటలో పంపిస్తానన్నా రండి అసిస్టెంట్ శెక్రటరీగారు"— "అదే నండి ఎవరో్న డ్రాప్ చైడానికి వెళ్ళింది టండి"...."తెలీగండి".... "అబ్బే యీపా టికి వొచ్చేస్తూ వుంటుందండి"...."మీరలా గుండండి. నేను రోడ్డు దాకా వెళ్ళి చూసొస్తాను-" ఇవీ సమాధానాలు నా ప్రశ్న లేమిటేమిటో మీరు గ్రహించుకో గలర్లెండి. నాకామాత్రం నమ్మకముంది.

"నో!" అని అరిచాను."మనం రిక్షాలో పోదాం అమ్మీ" అని కుడి చేతిని బెడ్ మీద అనుకుని లేచాను మళ్ళీ.

రఘు ఆటోమాటిక్ గా నా కుడి చేతి కిందకి వొచ్చేశాడు. నేను మంచం దిగే శాను. మా ఆవిడ విస్సహాయంగా మడత పెట్టిన నా యెడం చెయ్యి నింపాదిగా తీసుకుని "నొప్పిలేదు కదండీ" అంటూ; అప్పటికే సర్దేసిన ప్లాస్టిక్ బుట్ట పట్టుకుని. ముందు నడిస్తే ఏమిటో. వెనక నడిస్తే యేమిటో నన్నట్టుగా మా పక్కనే నడ వడం ప్రారంభించింది.




రూమ్ దాటాం; మూడో నిమిషాని కల్లాను "నే చెబుతున్నానా! కాలు నొప్పే. నెమ్మది నెమ్మది" అని సణుగుతోంది మా ఆవిడ.

"గుడ్ బై సార్." అంది వో—నర్సు హడావుడిగా పక్కనుంచి వెళిపోతూ. "విష్ యు ఎ హాపీ రికవరి!" అని ఆశీర్వచనం. అభినందనం కలిపిన హస్త ముద్ర చూపిం చింది.

"ఓకే; థేంక్యు; వెళ్ళొస్తాను సిస్టర్." అన్నాను.

"వెళ్ళడం వరకే. మళ్ళీ వస్తాననకండి. ఏంమ్మా!" అని నర్సు జోకేసి వెళ్ళి పోయింది.

వరండాలో నాలుగడుగులు నడిచామో లేదో; ఇద్దరు "వార్డ్ బోయ్"లు; కుడిచేతుల్తో సలాములు కొడుతూనే. కుడిచేతులకి తెలీ కుండా యెడం చేతులు జాపేరు. ఇద్దరి కిద్ద రూనూ.

"ధర్మానికి" వాళ్ళు చేతులు జాపితే "సాయానికి" అనుకుని. మా ఆవిడ. "కొంచెం పూతపట్టుకుని గేటుదాకా రండయ్యా" అంది.

"మా సంగతేమీ చూసేరే కాదండి!" అన్నాడొకడు "పట్టుకోరా" అని రెండో వాడికి చెబుతూ. మనస్ఫూర్తిగా ఆసరా కొస్తున్నట్టు నన్ను పట్టుకుని పద్ధతిగా నడి పించసాగారు వాళ్ళిద్దరూనూ.

"నేను చెప్పేను కదమ్మా? ముందు గేటు దాటించండసలు!" అన్నాడు రఘు.

"ఏంటండోయ్ మీరు చెప్పేది? పెద్ద డాక్టర్ గారికి కన్సల్టేషన్ ఫీజిచ్చేరు. బెడ్ కోసం మామూలిచ్చేరు. స్పెషల్ రూమ్ కోసం నుమమషలు కట్టేరు. అన్నీ అయి మాకాడికొచ్చే సరికేమో ఐదో. పదో పారె యిక; చెప్పేరుట. చెప్పేరు!" అని సణి గేడు కుడివక్క వార్డ్ బోయ్; కుడిభుజం పట్టుకుని శల్యసారథ్యం చేస్తూ.

చిటారుగా నుంచుండిపోయేను; వాడి మాటలు విని."ఇదుగో. చూడు; అమ్మీ!" అన్నాను.

కోపం వొళ్ళంతా కమ్మేసుకుంది; నెప్పి కంటా తీవ్రంగాను.

బెదురుకళ్ళతో చూసింది మా ఆవిడ.

"ఏమిటి వాడంటున్నది! నన్ను ట్రీట్ చేసింది డాక్టర్ సత్యకీర్తి గారేనా. కాదా:

## తెలుగు సాహితీ క్విజ్

1. "తిరుమాళిగ" అనే హాస్య రచన వ్రాసినది.
2. ఇటీవల ప్రభుత్వ నిషేధానికి కొంతకాలం గురైన తెలుగు నవల.
3. కుకవిని కుక్కతో పోల్చి నిందించిన ప్రప్రథమ కవి.
4. కథ. నవలా సాహిత్యాలు రాకముందు ప్రసిద్ధి పొందిన వాఙ్మయము.
5. "హిమాచల పర్వతము" అనే పదములో పునరుక్తి దోషం తొలగిస్తే.
6. "ప్రతివాడు"—అనేది ఏ సమాసము.
7. "తాపీమేస్త్రీ రామదీక్షితులు బి. ఏ. అనే కథ వ్రాసినది.
8. "రైతుబిడ్డ". "గృహప్రవేశం" చిత్రాలకు సంభాషణలు వ్రాసింది.
9. "చాసో" అనే సంక్షిప్త నామ కథా రచయిత. కవి.
10. తెలుగు ఆధునిక సాహిత్యంలో ఇంత వైవిధ్యమున్న రచనలు చేసిన ప్రగతి శీల రచయిత.

—ఎం. డి. సౌజన్య

సమాధానాలు

1. మునిమాణిక్యం
2. మరీచిక
3. నన్నెచోడుడు
4. శతకవాఙ్మయము
5. హిమాచలము
6. దుష్టసమాసము
7. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
8. గోపీచంద్
9. చాగంటి సోమయాజులు
10. కొడవటిగంటి

చెప్పుముందు."

"అవునండీ. అదంతా యిప్పుడెందుకు? ముందు అడుగెయ్యండి మెల్లిగాను." అంటూ బుట్టలోంచి వేనిటీ బాగ్ తీసి. తెరిచి. రెండు ఐదు రూపాయల నోట్లు లాగి వాళ్ళిద్దరికీ చెరోటీ చూపెట్టింది.

"అద్గదీ. ఉచ్చుకో. ఉచ్చుకో!" అన్నాడు రెండోవాడు.

"అదికాదమ్మగారు. తోటీలకి ఇంకో అయిదొస్తాయండి. ఇందాకట్నుంచీ మాచేమకు సూస్తున్నారు కూడాను" అంటూ మొదటి వాడు పుచ్చుకున్నాడు.

"సరే. తగులడు."

అదీ పుచ్చుకున్నాడు. "తమరలా శిరాకు పడ్తూ ఇయ్యకూడదండి. సంతోసంగా ఇయ్యాల" అని రిమార్క్ పారేసి మళ్ళా నన్ను నడిపించడం కార్యక్రమం మొదలు పెట్టాడు.

గేటు దాటాం; వాళ్ళిద్దరూ దండాలు పెడుతూ వెళ్ళారు.

"అదుగో. అక్కడ టాక్సీలున్నాయి. నేనీయన్ని పట్టుగుంటాను; రఘూగారూ మీరెళ్ళి టాక్సీపిలవండి." అంది మాఆవిడ.

"అవి వొద్దు లెండమ్మా—" అన్నాడు రఘు.

"ఏం." అంది వెర్రిమొహం వేసి. మా ఆవిడ.

అంత బాధలోనూ నవ్వొచ్చింది నాకు. "అవి బతికున్న వాళ్ళెక్కరు అమ్మీ! వాట్ని ఈగ టాక్సీలంటారు."

"శివశివా." అని మా ఆవిడ ముందు చెవులుమూసుకుని వెంటనే లెంపలేసుకుంది. "పోనీ ఆటో తీసుకురండి రఘూ; కలెక్టరాఫీస్ జంక్షన్ లో ఉంటాయిగావును."

"ఆటో వద్దమ్మీ కుదుపు వోర్చలేను."

ఓ రిక్షావాడు గభాల్న వొచ్చేసి "ఈ మాత్రం దానికి ఆటో యెందుకండి" అని మాతో కలిసి పోయాడు. "రండి. యిమానంలా తీసికెల్పోతాను" అని వెనక్కి తిరిగి. "ఓ రప్పిగా! నువ్వింకో బండ్లో ఈ అయ్యిగారెక్కించుకురాయే!" అని మా ఆవిడ చేతిలో బుట్టలాగేసి రిక్షాలో పెట్టాడు.

"ఉండు!" మా ఆవిడ కసిరింది, పెద్ద ఆఫీసర్ భార్య పోజుపెడ్తూ. "ముందా బుట్టఇలాగియ్యి! ... ఎక్కడికో అడగవు; ఎంత పుచ్చుకుంటారో చెప్పరు. ఏదో మహాభక్తి పరోపకారబుద్ధీ వున్నట్టు సామాన్లు పట్టుకుని బలవంతంగా యెక్కించీడం; తీరా యింటికి చేరేసరికి పది రూపాయిలియ్యి; పన్నెండియ్యి అంటూ నడిరోడ్డుమీద అసహ్యంగా గొడవ. మీ రిక్షావాళ్ళని ఎవరు నమ్మమన్నారు?" అని గట్టిగానే దెబ్బలాడిందండోయ్.

# చేప కన్నుల చపలచిత్తా

(నిందాస్తుతి)

(హ్యూస్టను లోని దక్షిణ భారతీయులంతా కలిసి మీనాక్షి పేరిట దేవాలయమొకటి కట్టి. అందులో ఆమె విగ్రహంతోపాటు శివ. వెంకటేశ్వర. కృష్ణ. విఘ్నేశ్వర. అయ్యప్పన్ విగ్రహాలు ప్రతిష్ఠానం చేశారు. ఆ సందర్భం గురించి రేగిన ఊహలు.)

చేప కన్నుల చపలచిత్తా
మధుర నుండీ తరలివచ్చీ
సిగ్గు లజ్జా వదలి వేసీ
భయము గియమూ విడిచి పెట్టీ
మంచిచెడ్డలు మాని వేసీ



ఎంత మందిని తెచ్చుకున్నావ్?
నీకు కట్టిన ప్రాంగణంలో!
ఏకంగా ఈశుడొక్కడు చాలలేదా
పక్క ప్రక్కన వేంకటేశుడు
కూడ నిండు కొలువుండాలా?
ముందు వైపున దొంగ రసికుడు
కృష్ణుడెందుకు చిలిపి చిన్ని
అప్పటప్పటి అవసరాలకు
అయ్య పయ్యడు కూడ అమిరేనా!
ఎంత మందిని దాచుకున్నావ్
నీకు కట్టిన ప్రాంగణంలో!

ఊరి వెలుపల
హ్యూస్టనవతల
ఏకాంత రాత్రుల
నలుగురయ్యల సన్నిధంలో
ఏమి భాగ్యం ఏమి భోగం
అనుభవిస్తున్నావో నారి నీవు.
కుఱ్ఱకుంకడు
పెద్ద బొజ్జడు
ఎలక నెక్కి ఆడుకుంటూ
నీ రసిక చేష్టల వీక్షణంతో
ఎంత కిందకు జారుతాడో!
వానినైనా అవతలుంచక
ప్రాంగణంలో ప్రవేశ పెట్టి
హద్దు పద్దులు దాటినావే

మధుర నుండీ తరలి వచ్చిన
చేప కన్నుల చిలిపిదానా
ఈ బహుళ సంబంధ
సరసత్వ పన్నాగమంతా
సుఖభోగ వాంఛా జనితమ్మె కాక
హ్యూస్టను వాస దక్షిణాదుల మధ్య
భాషాంతర తెరలను చించి
సన్నిహితం సమకూర్చుట కంటావు
బలే బలే లే నీ జస్టిఫికేషన్
అదే ఏదో రేషనలైజేషన్!
ఎంతమందిని ఉంచుకున్నా
ఏదో సాకు చెప్పగలిగితే
అపచారం కానేకాదని
అనర్థం రానేరాదని
మల్టిపులు సంబంధాలు
మంగళదాయకమని
మొనాగమిస్టు మానినులకు
నేర్పగలిగిన నెఱజాణా
మధుర నుండీ తరలివచ్చిన
చేప కన్నుల చపలచిత్తా!

—'సత్య'

# భువనేశ్వర్ ఆంధ్ర సమితి

భువనేశ్వర్ (ఒరిస్సా) ఆంధ్ర సాంస్కృతిక సమితి వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి రజతోత్సవ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా సమితి కార్యక్రమాలను సమీక్షించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీయుతులు ఎం. వి. రావు (అధ్యక్షుడు). ఎం. వి. ఎస్. పార్థసారధి (ఉపాధ్యక్షుడు) జి. జె. నెహ్రూ (కార్యదర్శి). వి.బి. రటునీకా. కె. రామారావు (సహకార్యదర్శులు). కె. రాజారావు. పి. వెంకట్రావు. ఎస్. వి. ఎస్. రామారావు. ఎస్. బంగారయ్య. ఎస్. వి. రమణ. కె.

## సమాచారమ్

ఎన్. మూర్తి. డి. రామప్రసాద్. జె. రాసు మోహనరావు కార్యనిర్వాహక సభ్యులుగా ఎమ్. బాలకృష్ణారావు కోశాధికారిగా ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధులుగా ఎన్. శేషమాంబ. జి. భవాని. ఎం. రామలక్ష్మి. ఎ. సుభద్ర. వి. రజని. వి. పద్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బాల్కో ఆంధ్ర మిత్ర కళా సమితి

ఆంధ్ర మిత్ర కళా సమితి (బాల్కో టౌన్‌షిప్. కొర్బా. బిలాస్‌పూర్. మధ్యప్రదేశ్) తొలి కార్యక్రమంగా "బాల్కో ఆంధ్రుల పరిచయం" అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇటీవల బాల్కో టౌన్ హాల్‌లో నిర్వహించారు.

"బాల్కో ఆంధ్రుల పరిచయం" అనే 20 పేజీల పాకెట్ సైజ్ పుస్తకంలో అక్కడి తెలుగువారి వివరాలు. చిరునామాలు పొందుపరిచారు. త్వరలో "ప్రవాసాంధ్రుల పరిచయం" అనే పుస్తకాన్ని విడుదల చేయనున్నట్టు. దానిలో ప్రచురణకై ప్రవాసాంధ్రుల పూర్తి వివరాలను కోరుతున్నట్టు ఈ పుస్తకంలో ప్రకటించారు.

"మధురా నగర్ వెళ్ళాలోయ్ ఎంత పుచ్చుకుంటావు?" అని సౌమ్యంగా అడిగేడు రఘు.

"మధురానగరండీ? ఐతే పదిరూపాయలెందుకండమ్మా. ఆరియ్యండి సాలు."

"ఆరూ లేదు. మూడూ లేదు. రెండ్రూపాయలిస్తాను. ఇష్టమైతే కట్టు లేకపోతే తప్పుకో— మేం యింకో రిక్షా బేరమాడుకుంటాం" అంది మా ఆవిడ. రిక్షాలో పెట్టిన బుట్ట లాగేయడానికి ప్రయత్నం మొదలెడుతూ.

రిక్షావాడు బుట్ట మాత్రం వదల్లేదు. వాడు మొదట అన్న మాట వదిలి. "బేరం"లో దాకచక్యంగా పాల్గొని. నాలుగు రూపాయలకి సెటిల్ చేసుకున్నాడు.

"రఘుగారూ! మీరు మీ సైకిల్ మీద వొస్తారు గదా. కొంచెం అలా మార్కెట్ వేపు వెళ్ళి ఏవేనా పళ్ళు కొనుక్కురద్దురూ, ఈ లోపుగా మేం యింటికి చేర్తాం" అంటూ మా ఆవిడ రిక్షా యెక్కింది.

* * *

"జగదాంబ" దాటేదాకా నన్ను సదుపాయంగా కూర్చోబెట్టడంలో నిమగ్న అయింది మా ఆవిడ. అందులో నేను ఊఁ. ఆఁ. అనవల్సిన పనివల్ల మాట్లాడలేకపోయాను. ప్రకాశరావు జంక్షన్ దగ్గర మళ్ళీ నా పాత ప్రశ్న గుమ్మడికాయ కూర తిన్నవాడి రోగంలా తిరగబెట్టింది.

"ఇప్పుడు చెప్పు. నాకు ట్రీట్మెంటిచ్చింది డాక్టర్ సత్యకీర్తిగారేనా- కాదా?"

"అవున్లెండి. సమంగా కూచోండి. మీరసలు."

"మరి ఆ వార్డ్‌బోయ్ ఏమిటి. అలా అంటాడు? వాడికేం మతీ సుతీ ఉన్నదా. లేదా?"

"అబ్బబ్బ ఒకటే సొద - ముందుకి వొంగోకండీ బాబూ- వెనక్కి చారబడండి."

సరిగా కూర్చున్నాను. మేఫేర్ జంక్షన్ దాకా ఆలోచించాను. అప్పుడు మళ్ళీ కదిలించాను. "అది కాదమ్మీ. సత్యకీర్తి గారు కూడా కన్సల్టేషన్ ఫీజూ బెడ్ మామూలూ స్పెషల్ రూమ్ ఎలాట్మెంటు ముదుపూ పుచ్చుకున్నాడా?......అదే. నువ్విచ్చేవా?"

"పోనీలెద్దురూ. ఏదో ఆత్రుతలో అవో రెండు ...వందలూ ఇవో రెండు వందలూ ఇచ్చేశా; అంతే కదా!" అని. రిక్షాలోనే నన్ను దగ్గిరిగా లాక్కుని "మీరు కులాసాగా ఇంటికొస్తున్నారు; అదే పదివేలు" అంది; మా ఆవిడ.

నేను కూడా కొంచెం ప్లేటు మార్చేను. "పోన్లే పాపం. మరైతేనూ. ఈ ప్లాస్టర్ వేసినందుకు. అసిస్టెంటు సర్జనుకి. సమయానికి మార్ఫియా ఇంజెక్షన్ ఇచ్చి అది చేసి. ఇది చేసి కష్టపడ్డ నర్సులకీ వాళ్ళకీ—?"

"అందరికీ ఇచ్చేను. మీ కవన్నీ యెందుకు. నిశ్చింతగా కూచోండి. చెప్పేను కదా; నా ఆత్రుత నాది. వాళ్ళకి బోల్డు కేసులు. నాకున్నట్టుగా వాళ్ళ దృష్టి మీ ఒక్కరి మీదా వుండదు కదా. ఇంకూరుకోండి ఏదో పెద్ద. ఎస్టేటంతా ఇచ్చిసినట్టు నడ్రోడ్డు మీద ఏమిటి మీ అల్లరి?"

"అబ్బే! నేనన్నది అది కాదే. నన్ను వాళ్ళంతా బాగా చూసేరు కదా అని అడుగుతున్నాను. ముఖ్యంగా సత్యకీర్తిగారు...."

"అందులో మాత్రం ఏలోటూ రానియ్యలేదు. ఏమాటకామాటే చెప్పుకోవాలి."

"సరే. ఈ కన్సల్టేషన్ ఫీజూ బెడ్ ఏర్పాటు; స్పెషల్ రూంకి మార్పు- వీటన్నిటికీ ఇంతా ఇంతా అని డాక్టర్ సత్యకీర్తి గారు తనే అడిగి పుచ్చుకున్నాడా. లేక నువ్వే గౌరవంగా ఆఫర్ చేసేవా? అదీ. నే నడగడం...."

"నా.స్ సెబుతా వినుకోండి బాబు. అనాటిదేకీ పెద్ద డాక్టరుబాబులు సొయంగ అడగరండి.... దానికేరే బోకర్లుంటారండి. అంతితేగాని సూద్రు; ఇంతితేగాని బెడ్డియ్యరు అంటారండి. ఓల్ రడీగా ఇయ్యకపోయ్నా సరే; ఇత్తారని తెలిస్తే సాలు. ముందు పన్లయిపోతాయండి శకశక. ఒకో పనీ అయిపోగానే వాకో రేటూ వొడ్డీ గల్పి వొసూల్ జేసేత్తరండి" అన్నాడు రిక్షావాడు.

"ఎందుకు చెప్పండి. అయిందానికి కొందానికీ అల్లరి? ........ అఖరికి వాడా. మనకి నచ్చజెప్పగం? అవ్ వ్ వ్వా" అంది మా ఆవిడ. నా చెవిలో.


* * *

ఇంటికి అల్లంత దూరం నుంచే ఇటు. అటు అని డైరెక్షనిచ్చి రిక్షాని మా ఇంటికి తొక్కించుకొచ్చింది మా ఆవిడ. బండి ఆపి. తను దిగి "ఇందలత(వ(రు అద్దికుంటున్నారా. బావ్?" అన్నాడు రిక్షా అబ్బి.

"అద్దెకే అని చెప్పు. ఈ మేడ మన స్వంతం అని చెబితే మరో నాలుగు రూపాయలు లాగడానికి ట్రై చేస్తాడు" అని గుసగుసలాడేను.

"వాడి మొహం! బేరం కుదిరేక పావలా అర్థా అడగాలి గాని రూపాయలూ. నాలుగులూ ఎవళిస్తారు" అని రిక్షా దిగింది మా ఆవిడ. "ఓయ్. ఇలా రావోయ్. ఐగారికి కొంచెం చెయ్యూత ఇయ్యి."

రిక్షావాడు నాకు చెయ్యందించి మా ఆవిడ వేపే చూస్తూ. "నానన్నదానికేటి సెప్పేరే గాదు. ఇందల శిరంజీవులు గోరని ఉందో రండి ఆప మీకేటౌతారమ్మ?"




"మా మామగారేనోయి." అంది మా ఆవిడ సంతోషంగా.

"అద్దిగలాగ జెప్పండి." అంటూ అంత లోనే ఖులాసా తెచ్చుకున్నాడు. నన్ను పువ్వులా పట్టుకున్నట్టు. మెత్తగా తీసుకెళ్ళి నట్టు. ఎంతో మార్పు: క్షణాల్లో.....ముందు గది ద్వారం దగ్గిర కుషన్ కుర్చీలో నన్ను పొందిగ్గా కూచో బెట్టేడు. మా ఆవిడ వేనిటీ బ్యాగ్ తీసి. తెరిచి. రెండు రెండేసి రూపా యల నోట్లు లాగింది అందులోంచి.

"ఏటేటీ. డబ్బు లిత్తన్రా? ఒద్దమ్మగోరూ ఈ బాబు శిరంజీవులుగారి కుమార్ళేగదమ్మ. నాను డబ్బులుచ్చుకోనమ్మ యీనకాడ."

"అదేం." అంది మాఆవిడ; తెల్లబోయి.

"అదేటమ్మ. అలగంతారు! శిరంజీవులు గోరంతే. నాకూ మా కుటమానానికీ దేవుండితో సమానమమ్మ. ఆబాబు సల్లగ సూడ బట్టే ఇయాల మేమింతగెంజి తాగుతన్నం" అని దండం పెట్టేడు. "అబ్బోలమ్మా. అదొప్పుడుమాట? అగ్గురారంలో బూండున్నతావా. అనకాపిల్లిలో బెల్లందిమ్మలు మోత్తావా అని-వొకటి గాదండి. మాఅయ్యకోదారి సూపించినోరు ఆరేగదండీ!......... సరింగ ఆ టయాంనోనే నీను పుట్టినానంట. బాబూ. బొట్టెడు పుట్నాడు. ఆడికి మీరే పేరెట్టాలని మాయయ్యడిగితె; ఆబాబెప్పుదో అరి వొయిసు నప్పుడు నాటకాలు కట్టి తప్పుడు సత్తెకీర్తి యీసం గట్టేవోరంట. ఆ పేరిష్టమని; మా అయ్యతో సెప్పి: నాకా పేరెట్టించి నారంటండి. నోరుతిరక్క మావోళంతా ఒరేసత్తెం అనేత్తారు గానండి; సంతకంపడి తప్పుడు నాను సత్తెకీర్తి నేనండి. ఈ రిచ్చా కొనుక్కునీతప్పుడు సాచ్చి సంతకం వెట్టింది ఆరే గదండి!"

"ఇదేం మాలోకంరా బాబూ. చచ్చిచెడీ కేజీ హెచ్చి నించి ఇంతదూరం యిద్దరిన్ని లాక్కొచ్చేవు. డబ్బులు తీసుకోరా అంటే ఏమిటేమిటో చెప్తావు. నీకు మా మావంగారిమీద విశ్వాసం ఉండడంలో తప్పులేద నుకో గానీ. నీకష్టం మా రుణంలో ఉంచి పోడం మాకు జయం కాదు నాయినా. ఇంద. తీసుకో." అని మా ఆవిడ వాడికి చాలా దగ్గిరిగా వెళ్ళి నోట్లు అందించబోయింది.

"ఒగ్గెయ్యమ్మా. సిన్నతనం. కొత్త. నీకేటిదెల్సు నా సంగతి. డబ్బులుచ్చుకోడం వనే కొశ్నే లేదు. ఈ యింటికాడ. తమువురు మంచి అదును మీదున్నప్పుడు నా బండెక్కినారు. నా రునమే కొంత తీర్నాది గాని మీర్నాకు రునవుంటారన్నది నేదే నేదు. ఎల్తొత్తానమ్మ. దయుంచండి" అని వెనక్కి తిరిగేడు రిక్షావాడు. ఆ ఊపులో నాలుగడుగులు వేస్సేడు.

"ఇదుగో. ఇదుగో సత్యకీర్తీ. ఇలా రా. మాట! పోనీ ఈ పూట ఇక్కడ భోంచేసి వెళ్ళు. లేకపోతే నాకు చాలా యిదిగా వుంటుంది" అని మాఆవిడ వాడివెంటపడ్డాది.

వాడు నమస్కారం పెట్టేడు. "ఎక్కడ దిన్నా. ఏం దిన్నా ఇక్కడ దిన్నట్టేనమ్మా. అంతా శిరంజీవులు గోరి పెసాదవే" అని రిక్షా యెక్కేశాడు.

మా ఆవిడ. వాడు వెళ్ళిన వేపు చూస్తూ. వాడు సందు మలుపు తిరిగేదాకా అలా నిలబడిపోయింది. అప్పుడు భారంగా అడుగు లేస్తూ లోపలికొచ్చి నా పక్కనే చతికిలపడి పోయింది. కళ్ళంట రెండు ఆనందబాష్పాలు కాబోలు రాలేయి గాని. నోటంట ఒక్క మాట రాలేదు.

"చూసేవా? అదీ తేడా. అక్కడా సత్యకీర్తే; ఇక్కడా సత్యకీర్తే డాక్టర్ సత్యకీర్తి తండ్రిగారు కూడా; మా నాన్నగారు అగ్రహారంలో వున్నప్పట్నించి ఆయన వెనక తిరిగి; అయ్యా. బాబూ. కుర్రాణ్ణి చదివించుకుంటానంటూ ఎప్పటికప్పుడు డబ్బో. ధాన్యమో. అవరాలో. ఆఖరికి గుడ్డలో పట్టుకెళ్తూనే ఉండేవాడు. ఇతను ఎంబీబీఎస్ నాలుగో యేడు చదువుతూ వుండగా ఆయన పోయారు. కాని మా నాన్నగారు ఊరుకో లేదు. ఆ కుటుంబానికి వర్ధంత ఖర్చు పెట్టి ఇతని చదువు కడితేరించేరు. "మీ రుణాన ఉన్నాం బాబుగారూ" అనేది వాళ్ళమ్మగారు. "మీవారు డాక్టరైతే ఎవరి రుణమూ వుంచుకోడు లేవమ్మా" అని నాన్నగారనేవారు. ఎంబీబీయస్ అయి; ఎముకల వైద్యంలో ఎమ్మెస్ కూడా చేసి; ఇవాళ నా వొంటికి ఆపదొస్తే నీ దగ్గిర కన్సల్టేషన్ ఫీజు. బెడ్ ఇచ్చినందుకు మా మూలు: స్పెషల్ రూమ్ ఎలాట్ చేసినందుకు అమ్యామ్యా అన్నీ పద్ధతి ప్రకారం లాగేసి ఇలా రుణం తీర్చుకున్నాడంటే. విరిగింది నా ఎముక కాదు అమ్మీ; మా నాన్నగారి ఎముక!" అన్నాను ఆవేశంగా.

"పోన్లెండి. ఆయన చేతికి ఎముకలేదు కదా. విరగడానికి!" అని మా ఆవిడ కళ్ళు తుడుచుకున్నాది.

నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి !



చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి !

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు మొ॥ సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:— ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గం॥ నుండి సాయంత్రం 6-30 గం॥ వరకు.

ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి. 9 గం॥వరకు.

డాక్టరు. డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్

పార్కు రోడ్, గుడివాడ—521 301. ఫోన్ : 522 హాస్పటల్, 540 నివాసం.

